

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం
**ఆదాయం: 5 వ్యయం: 5**
**రాజపూజ్యం: 1 అవమానం: 5**

**చైత్రం:** కుటుంబంతో సంతృప్తిగా ఉంటారు. ప్రయాణాలు కలిసివస్తాయి. ప్రారంభించిన పనులు ఏకాగ్రతతో చేస్తారు. ప్రభుత్వ పనులు పూర్తి కావడం కొంత ఆలస్యమవుతుంది. ఖర్చుల నియంత్రణ అవసరం.

**వైశాఖం:** తలపెట్టిన పనుల్లో సానుకూలత ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా కొనసాగుతాయి. ఆదాయం పెరుగుతుంది. వివాహాది శుభ కార్యాల ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

**జ్యేష్ఠం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. రావలసిన డబ్బు అందుతుంది. ఆదాయం పెరుగుతుంది. వ్యాపారం లాభసాటిగా కొనసాగుతుంది. కొత్త పనులు చేయడంపై మనసు నిలుపుతారు. ఆరోగ్యంగా ఉంటారు.

**ఆషాఢం:** విద్యార్థులు చదువులో రాణిస్తారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాల ద్వారా కార్యసిద్ధి ఉంది. బంధుమిత్రులతో సంతృప్తి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు.

**శ్రావణం:** కుటుంబంతో సంతోషంగా ఉంటారు. ప్రభుత్వ, రాజకీయ పనులు నెరవేరుతాయి. ఉద్యోగులకు అధికారుల ఆదరణ లభిస్తుంది. ఆదాయం స్థిరంగా ఉంటుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది.

**భాద్రపదం:** కొత్త పనులు ప్రారంభించే ఆలోచనలో ఉంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. ఆస్తి తగాదాలు ఓ కొలిక్కి వస్తాయి. వివాదాలకు దూరంగా ఉంటారు. శారీరక శ్రమ పెరగవచ్చు.

**ఆశ్వయుజం:** ప్రయాణాలు కలిసి వస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఆత్మీయుల సూచనలతో పనులు నెరవేరుతాయి.

**కార్తికం:** అధిక శ్రమతో పనులు పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. అనవసరమైన విషయాల ఆలోచన వలన అధైర్యం చోటు చేసుకుంటుంది. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది.

**మార్గశిరం:** రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆరోగ్యంగా ఉంటూ, ఉత్సాహంగా పనులు చేస్తారు. సంయమనంతో నిర్ణయాలు తీసుకుంటారు. దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది.

**పుష్యం:** ఆదాయం పెరుగుతుంది. కొత్త దుస్తులు, వస్తువులు కొనుగోలు చేస్తారు. కోర్టు, రాజకీయ, ప్రభుత్వ పనులు నెరవేరుతాయి. వివాహాది శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. భూ లావాదేవీలు అనుకూలిస్తాయి.

**మాఘం:** ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఖర్చులు చేయడం అవసరం. ముఖ్యమైన పనులలో జాప్యం ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉంటారు. సాహితీవేత్తలకు అనుకూలం.

**ఫాల్గుణం:** రాబడి పెరుగుతుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ఓపికతో పనులు చేస్తారు. ఆఫీసులో తోటి వారితో అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. స్నేహితులు, ఆత్మీయులతో పనులు నెరవేరుతాయి.



## మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు
**ఆదాయం: 8 వ్యయం: 14**
**రాజపూజ్యం: 4 అవమానం: 5**

**చైత్రం:** ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. వృత్తి, వ్యాపారం లాభసాటిగా కొనసాగినా, సిబ్బందితో ఇబ్బంది ఉంటుంది. బంధుమిత్రులతో వివాదాలు ఉంటాయి. ఉద్యోగులకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయి.

**వైశాఖం:** రావలసిన డబ్బు అందుతుంది. తలపెట్టిన పనులు ఇట్టే పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి. వాహనం విషయంలో ఖర్చులు ఉంటాయి.

**జ్యేష్ఠం:** ప్రారంభించిన పనులు ఆటంకాలతో పూర్తవుతాయి. విద్యార్థులు శ్రమించవలసిన సమయం. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఉద్యోగులకు స్థానచలన సూచన. బంధుమిత్రులతో అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి.

**ఆషాఢం:** రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**శ్రావణం:** అందరి సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. పనులలో శ్రమ అధికమవుతుంది. ప్రయాణాల వల్ల అలసటకు గురవుతారు. కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఆస్తి తగాదాలు కొలిక్కి వస్తాయి.

**భాద్రపదం:** ఆరోగ్యంగా ఉంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలు కలిసి వస్తాయి. అధికారుల మన్ననలు అందుకుంటారు. రాజకీయ, కోర్టు వ్యవహారాల్లో అనుకూల ఫలితాలు ఉంటాయి.

**ఆశ్వయుజం:** తలపెట్టిన పనులు కలిసివస్తాయి. స్నేహితులు, బంధువులతో వైషమ్యాలు తొలగిపోతాయి. కొత్త పరిచయాలతో కార్యసాఫల్యం ఉంటుంది. కుటుంబంతో సంతోషంగా కాలం గడుపుతారు. ఖర్చుల నియంత్రణ అవసరం.

**కార్తికం:** ఉద్యోగులకు అనుకూల వాతావరణం ఉంటుంది. ఇంక్రిమెంట్, బోనస్ అందుకుంటారు. కుటుంబ పెద్దల సహకారంతో కొన్ని పనులు నెరవేరుతాయి. సమయోచితంగా నిర్ణయాలు తీసుకుంటారు.

**మార్గశిరం:** ఇంటాబయటా సంతృప్తిగా ఉంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో సంతృప్తి లభిస్తుంది. దేవతా, గురుభక్తి పెరుగుతుంది. పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

**పుష్యం:** వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు వస్తుంది. ఆదాయం స్థిరంగా ఉంటూ, క్రమేపీ పెరుగుతుంది. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి.

**మాఘం:** వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. కొత్త వాహనం కొనుగోలు చేస్తారు. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ఫాల్గుణం:** రావలసిన డబ్బు రావడంలో జాప్యం కలుగుతుంది. కొత్త పనుల్లో ఆలస్యం ఉంటుంది. వాహనం మూలంగా ఖర్చులు ఉంటాయి. దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు.